# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన తేది. 20.08.2018.

## పగటి సమయంలో ఇళ్ళలో దొంగతనాలకు పాల్పడే పాత నేరస్థుని అరెస్ట్

***అతని వద్ద నుండి రెండు కేసులలో రూ. 34 వేలు విలువైన ల్యాప్ టాప్, హోమ్‌దియేటర్, చిన్న గ్యాస్ సిలిండర్ మరియు నగదు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి. హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో జరుగుతున్న దొంగతనాలు నియంత్రణ నిమిత్తం క్రైమ్ డి.సి.పి శ్రీమతి రాజకుమారి ఐపిఎస్ గారి పర్యవేక్షణలో సిసిఎస్ పోలీసులు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి, పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్థులు అనుమానాస్పద వ్యక్తులు మరియు పాత నేరస్థుల కదలికపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.20.08.2018న సిసిఎస్ పోలీసులు అందిన సమాచారం మేరకు విజయవాడ, సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధి, రైల్వే క్వార్టస్ సమీపంలో అనుమానంగా తచ్చాడుతున్న పాత నేరస్థుడిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో ఇతను మాచవరం, నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలలో–2 నేరాలను చేసి నట్లు వెల్లడి కావడంతో అతన్ని అరెస్టు చేసి అతని వద్ద నుండి సుమారు *రూ.34 వేలు విలువైన ల్యాప్ టాప్, హోమ్‌దియేటర్, చిన్న గ్యాస్ సిలిండర్ మరియు నగదు స్వాధీనం* చేసుకోవడం జరిగింది.

విచారణలో...కృష్ణజిల్లా, బాపులపాడు మండలం, మల్లవల్లికి చెందిన 20 సంవత్సరాల పాత నేరస్థుడు చెడు వ్యసనాలకు చెడు తిరుగుళ్ళకు అలవాటు పడి తేలికగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో చిన్న తనం నుండి చిన్న చిన్న నేరాలు చేసి జైలుకు వెల్లడం జరిగింది. జైలు నుండి బయటకు వచ్చిన తరువాత తన పాత నేరప్రవృత్తిని మానక ప్రస్తుతం విజయవాడ వచ్చి సింగ్‌నగర్‌లో ఉంటూ రాడ్ బెండిగ్ పని చేస్తూ పగటి సమయంలో తాళాలు వేసి ఉన్న ఇళ్ళను నిశితంగా పరిశీలించి ఎవరూ చూడకుండా అనుమానం రాకుండా తాళాలను విరగకొట్టి దొంగతనాలకు పాల్పడటం జరిగింది. ఈక్రమంలో ది.02.06.2018వ తేది మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని గుణదల, వెల్లంకి రామయ్య వీధిలో ఒక ఇంటి తాళం పగులగొట్టి ఇంటిలోని *ల్యాప్ టాప్, హోమ్‌దియేటర్, చిన్న గ్యాస్ సిలిండర్*‌లను మరియు ది.01.07.2018వ తేది నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాధానగర్‌లోని ఒక ఇంటి తాళం పగులగొట్టి ఇంటిలోని రూ.5,000/–ల నగదును దొంగిలించిడం జరిగింది.

ఈ క్రమంలో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాచవరం, నున్న పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపగా సి.సి.ఎస్ పోలీసులు అనుమానితులు మరియు పాత నేరస్థుల కదలికల పై నిఘా ఏర్పాటు చేసి సిసిఎస్ పోలీసు వారికి అందిన సమాచారం మేరకు ది.20.08.18న విజయవాడ, సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధి, రైల్వే క్వార్టస్ సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న పాత నేరస్థుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి సుమారు *రూ.34 వేలు విలువైన ల్యాప్ టాప్, హోమ్‌దియేటర్, చిన్న గ్యాస్ సిలిండర్ మరియు నగదు స్వాధీనం* చేసుకోవడం జరిగింది.

--xx--